10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 20 జనవరి 2025 | పేజీలు 8






2024 ఆగష్టు 16న అప్పటి ఏసిపి సాయిబాబా, టిపిఎస్ ప్రభావతి సీల్ వేసిన..ఫైల్‌ఫోటో..

# ఫాక్స్‌సాగర్ నాలాపై... "ముడుపుల" నిర్మాణాలు

## ఇరిగేషన్-జీహెచ్‌ఎంసి చేతివాటానికి పరాకాష్ఠ..

మాధవ్ పత్తి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 19:** అధికారులను ప్రసన్నం చేసుకొని.. కొందరు నేతలు, ప్రశ్నించే వారికి పైసలు పడేస్తే.. ప్రభుత్వ కార్యాలయాలను కూడా తాకట్టు పెట్టే అధికార యంత్రాంగం తయారైంది.. ఓ వైపు ఇరిగేషన్ శాఖలో ఏఈ స్థాయి అధికారులు కూడా వందలకోట్ల రూపాయల అక్రమార్జన ఏసీబీకి పట్టుబడినా.. ఇరిగేషన్ అధికారుల్లో మార్పు రావడం లేదు.. ఇక జీహెచ్‌ఎంసి అంటేనే మహానగరంలో "మోస్ట్ కరెప్షన్‌గా" తయారైంది.. టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ అంటేనే దోపిడీకి ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది..? అలాంటి ఈ రెండు శాఖలు (ఇరిగేషన్- జీహెచ్‌ఎంసి) సమన్వయంతో చాకచక్యంగా చారిత్రక ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాను ప్రోత్సహిస్తున్నారు..కౌంటర్ దాఖలు చేస్తే, వెకెట్ అయ్యే కోర్డు ఆర్డర్ సాకుతో..! ఇరిగేషన్, జీహెచ్‌ఎంసి లక్షలు దండుకుని కబ్జాదారునికి సహకరిస్తున్నారు.. చట్టపరంగానే ఎంతటి వారు ప్రశ్నించినా చెప్పుకోవడానికో సాకు ఉంటేచాలు.. ప్రభుత్వ కార్యాలయాలు కూడా విక్రయిస్తారేమో..? కుత్బుల్లాపూర్ గ్రామం నుండి సుచిత్రాకు వెళ్ళేదారిలో ఉన్న "మూసీనదిని కలిపే ఫాక్స్‌సాగర్ నాలాపై దర్జాగా "బిల్డర్‌గా శ్రీదర్" అక్రమ నిర్మాణంపై అధికారులకు, కొందరు రాజకీయ పార్టీల నేతలకు లక్షల్లో ముట్టినట్లు సమాచారం.. అందుకే జీహెచ్‌ఎంసి, ఇరిగేషన్ అధికారులు కోర్టు ఆర్డర్ ఉందనే సాకుతో బిల్డర్‌కి సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది..



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

Office of the
Deputy Commissioner,
Quthbullapur Circle No.25,
GHMC

L.r.No.912/TPS/C-25/KPZ/GHMC/2024 616 Date.09.12.2024

To
Sri Akula Satish,
Plot No.20, Flat No.402,
Hare Shri Avenue 1,
Srinivas Nagar Colony,
Nizampet-500090.

Sub:-GHMC - TPS - Circle No.25 - Complaint received in Prajavani regarding unauthorised construction in Plot No.1/P, 22/P, Sy No.229 to 233, Ganesh Nagar, Jeedimetla, Quthbullapur- Information provided - Regarding.
Ref:-Your Complaint dt.09.12.2024 filed in Prajavani.

With reference to the above subject cited, it is to inform that you have filed a complaint before this office, wherein it is stated unauthorised construction work is taking place adjacent to Fox sagar Nala Buffer Zone in Plot No.1/P, 22/P, Sy No.229 to 233, Ganesh Nagar, Jeedimetla, Quthbullapur. Further, it is stated that the GHMC has sealed the said building on Dt:16.08.2024, but the owners have illegally removed the seal and proceeding with construction work. Finally, you have requested to file a criminal case against the owners and demolish the construction by canceling the building permissions.

In this connection, it is to inform that the owners have unauthorisedly proceeding with construction work by combining all the three plots and completed slabs of cellar, Ground + 2 upper floors, for which this office has issued a show cause notice and Speaking Order under the provisions of TSbPASS/ GHMC Act duly directing them to stop construction and to remove unauthorised construction. But the owners have not obeyed this office directions and proceeding with construction work. Immediately, this office has sealed the said building under section 461-A of GHMC Act.

Aggrieved to the above, the owners have approached Court of the Additional Senior Civil Judge, Medchal on filing OS No.145 of 2024, OS No.143 of 2024 & 138 of 2024 and got perpetual injunction orders against the respondent corporation, for which this office is filing counter affidavit before the Hon'ble Court and after obtaining appropriate orders from the Hon'ble Court, this office will take necessary action in the matter. And after obtaining the orders, the owners are again proceeding with construction work unauthorisedly by removing the GHMC seal. For which this office will address a letter to the Station House Officer, Petbasheerabad with a request to action against the owners for removing seal and violation of GHMC rules.

This is for your kind information.

Deputy Commissioner
Circle-25, KZ-GHMC

కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్-25 అధికారుల సమాధానం..

ఎపిసోడ్-1

- కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్-25 పరిధిలోని ఫాక్స్‌సాగర్ నాలాపై బిల్డర్ శ్రీదర్ అక్రమ నిర్మాణం..
- చట్ట ప్రకారం సీజ్ చేసిన జీహెచ్‌ఎంసి సర్కిల్-25.. కోర్టు ఆర్డర్ పేరిట పరోక్ష సహకారం..
- ప్రజావాణి ఫిర్యాదు దారుడికి సమాధానంలో.. అధికారుల బాధ్యతా రహితం..
- 125 ఏళ్ళ చారిత్రక ఫాక్స్‌సాగర్ "చెరువు నాలా" మూసీని కలిపే నాలాపై మార్వాడీ అక్రమ నిర్మాణం..
- కబ్జాదారునికి అండగా "ఇరిగేషన్ నార్త్ ట్యాంక్ డివిజన్" అధికారులు..
- అప్పుడు "తిరుమల హైట్స్"- ఇప్పుడు మార్వాడీ బిల్డింగ్‌పై ఇరిగేషన్ ఈఈ దృష్టికి పలుమార్లు...
- చారిత్రక నాలాపై హైడ్రా దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..
- సీజ్ చేసిన జీహెచ్‌ఎంసికి భారీగా ముడుపులు..? ఇరిగేషన్ అధికారులకూ లక్షల్లో మామూళ్ళు..!

- కౌంటర్ దాఖలు చేయని యంత్రాంగం.. టిజి-బిపాస్ చట్టాన్ని.. చట్టంతోనే అణిచివేస్తున్న బిల్డర్..
- ఒక్క కోర్టు ఆర్డర్ తెచ్చుకోండి.. మేము మీకు సహకరిస్తాం.."ఇరిగేషన్-జీహెచ్‌ఎంసి" ఒప్పందం..?
- కళ్ళముందే నిర్మాణం పూర్తవుతుందని వార్తలు వచ్చినా..! చర్యలు తీసుకోకుండా సహకారం..
- 1897-99 బ్రిటీష్ కాలంనాటి చారిత్రక నాలా.. కబ్జాదారుడికి అమ్ముడు పోయిన అధికారులు..?



ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణం 2024 జులై 19న ఇలా..

-2లో



ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ కట్టడం ప్రస్తుతం ఇలా..

# ముగిసిన సింగపూర్ టూర్.. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ బృందం



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ టీమ్ మూడు రోజుల సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. చివరి రోజున సింగపూర్ పర్యటనలో రేవంత్ బృందం అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ ) ప్రతినిధులతో చర్చలు జరిపింది. హైదరాబాద్ లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను సీఎం వారికి వివరించారు.

-3లో

# తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇస్తాం..

**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యాపేట జిల్లాలో నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ పాలనలో.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం ఇస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్తగా

-3లో




# ఫాక్స్‌సాగర్ నాలాపై.. "ముడుపుల" నిర్మాణాలు..



1897-99లో ఫాక్స్‌సాగర్ చెరువు నాలాకి శిలాఫలకం నేటికీ ఉన్నది..

- మొదటి పేజి తరువాయి

జీహెచ్‌ఎంసి సీజింగ్‌ల డ్రామాలు..! ఇరిగేషన్ ముడుపుల సమాధానం.. వెరసి చారిత్రక ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాకు శ్రీకారం చుట్టి, సమన్వయంతో సహకరిస్తున్నారు.. ఆపరేషన్ "హైడ్రాను" తెలంగాణ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో అమలు పరిచిందోకానీ..! జీహెచ్‌ఎంసి, నీటిపారుదల శాఖ అధికారులకు కామధేనువు, కల్పవృక్షంగా కాసుల వర్షం కురిపిస్తుంది.. ఇదంతా బహిరంగమే కాదని చెప్పమనండి.. ఒక్క కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే కోకొల్లలు.. ముఖ్యంగా చెప్పాలంటే..! "ఆపరేషన్ హైడ్రా"లో ఆ కీలక మలుపే, కబ్జాదారులని ప్రోత్సహిస్తుందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. పులి గాండ్రింపు కాస్త.. పిల్లి కూతలా తయారైందని ఎగతాలి చేసేవారు లేకపోలేదు.. 1979 నుండి సుమారు 40 సంవత్సరాల క్రితం ఉన్న చెరువులను, చారిత్రక నాలాలను "ఆపరేషన్ హైడ్రా" ద్వారా పునరుద్దరిస్తామని "మేధావుల" ఆలోచనలతో హైడ్రాను అమలు చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్.. రాజకీయ విమర్శలు, సోషల్ మీడియా కథనాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముఖ్య నేతల కలయికలతో "హైడ్రా" అణిచివేతకు గురైందని తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా తయారైన విషయం తెలిసిందే.. దీతో "ఆపరేషన్ హైడ్రా" చర్యలు "1979-2024" నాటికి 40 ఏళ్ళ కుంచించుకు పోయింది.. అదే ఇప్పుడు చెరువులు, నాలాల కబ్జాలకు బలం చేకూర్చింది..




ఫాక్స్‌సాగర్ చారిత్రక నాలా ఆనవాళ్ళు..

**ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాదారులు కోర్టు నుండి "ఓఎస్" నెంబర్‌తో తెచ్చుకున్న ఇంజెక్షన్ ఆర్డర్‌ను తొలగించడానికి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి, న్యాయస్థానం నుండి తగిన ఉత్తర్వులు పొందిన తర్వాత, జీహెచ్‌ఎంసి అధికారులు అక్రమ నిర్మాణంపై అవసరమైన చర్యలు తీసుకుంటుందని 2024 డిసెంబర్ 9న తెలిపారు.. మరో వైపు కోర్టు ఆర్డర్ ఉందని సంబంధిత అక్రమ నిర్మాణాదారుడు జీహెచ్‌ఎంసి సీల్‌ను తొలగించి "టిజి-బిపాస్" చట్టాన్ని ఉల్లంఘించి మళ్లీ అనధికారికంగా నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారని.. దీని కోసం జీహెచ్‌ఎంసి ఈ కార్యాలయం సీల్‌ను తొలగించడంపై జీహెచ్‌ఎంసి నిబంధనలను ఉల్లంఘించినందుకు సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలని పేట్ బషీరాబాద్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కి, లేఖను పంపుతున్నట్లు తెలిపారు..**

## అక్రమార్కులు కోర్టు ఆర్డర్‌ను పొందారు..!

జీహెచ్‌ఎంసి అధికారుల షోకాజు నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్‌లను అక్రమార్కులు బేఖాతర్ చేయడంతో.. 2024 ఆగష్టు 16న కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్-25 అధికారులు సీల్ వేశామని ఉప కమిషనర్, ప్రజావాణి ఫిర్యాదు దారులకు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు.. అక్రమ నిర్మాణదారునికి ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ..! మేడ్చల్ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించారు.. అక్రమ నిర్మాణదారుడు జీహెచ్‌ఎంసి కార్పొరేషన్‌కు వ్యతిరేకంగా శాశ్వత ఇంజక్షన్ ఉత్తర్వులను ("%వా చీశీ.145 శీట 2024, వా చీశీ.143 శీట% 2024 అండ్ 138 %శీట% 2024 లను పొందారని లేఖలో పేర్కొన్నారు.. ఈ కార్యాలయం ఆనరబుల్ కోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేస్తోందని సమాధానం ఇచ్చారు..

## సీజ్ చేశాం..! పోలీసులకు ఫిర్యాదు చేశాం..!

ఫాక్స్‌సాగర్ నాలా కబ్జాపై ప్రజావాణి ఫిర్యాదులకు, కుత్బుల్లాపూర్ సర్కిల్-25 ఉప కమిషనర్ ఇచ్చిన మొక్కుబడి సమాధానం కబ్జాదారులకి అనుకూలంగా మారిందని విమర్శలు వస్తున్నాయి.. కమిషనర్ ఇచ్చిన సమాధానం ఇలా ఉంది..! భవన నిర్మాణ యజమాని మూడు ప్లాట్‌లను కలిపి సెల్లార్, గ్రౌండ్, 2 అంతస్తులు నిర్మిస్తుండగా కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి కార్యాలయం నుండి టిజి-బిపాస్ జీహెచ్‌ఎంసి చట్టప్రకారం.. చట్టంలోని నిబంధనల ప్రకారం షోకాజ్ నోటీసు, స్పీకింగ్ ఆర్డర్‌ను జారీ చేసిందని పేర్కొన్నారు.. నిర్మాణాన్ని నిలిపివేయాలని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఆదేశించినా..! నేటికీ చర్యలు తీసుకోక పోగా.. నిర్మాణం తుది దశకు చేరుకుంది..అయితే భవన నిర్మాణ యజమాని జీహెచ్‌ఎంసి నోటీసులని, ఆదేశాలను ఉల్లంఘనపై వెంటనే,జీహెచ్‌ఎంసి చట్టంలోని సెక్షన్ 461-ఏ కింద సంబంధిత భవనానికి సీలు వేసినట్లు పేర్కొన్నారు..

## ఫాక్స్‌సాగర్ నాలాపై.. అక్రమ నిర్మాణం బహిరంగమే..

1897-9 నాటి 125 ఏళ్ళ చారిత్రక ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ నిర్మాణం చేపడుతుంటే..!సంబంధిత నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్..! కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసి సర్కిల్-25 డిప్యూటీ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారిహోదృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. ఫాక్స్‌సాగర్ చెరువు అలుగు (సర్‌ప్లస్ నీటిని) మూసీనదిలో కలిపే నాలాను కబ్జాచేస్తున్నారని వార్తలు వచ్చినా..! దున్నపోతు మీద వర్షంపడిన చందంగా వ్యవహరిస్తున్నారు.. దీనికి తోడు 2024 ఆగష్టు 16న అప్పటి ఏసిపి సాయిబాబా, టిపిఎస్ ప్రభావతి సీజ్‌చేసి ఫోటోషూట్ చర్యలు చేపట్టారు.. అయినప్పటికీ..! వాళ్ళు బదిలీపై వెళ్ళి పోగానే..! కొత్తగా వచ్చిన అధికారులతో మళ్ళీ ఒప్పందం కుదుర్చుకుని యధావిధిగా పనులు చేయడం వెనుక, ప్రస్తుత జీహెచ్‌ఎంసి, ఇరిగేషన్ అధికారుల చేతివాటం ఉన్నట్లు సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. నాలా రిటైనింగ్ వాల్ పైనే దర్జాగా నిర్మిస్తుంటే ఇరిగేషన్,జీహెచ్‌ఎంసి సర్కిల్-25 అధికారులు మామూళ్ళ మత్తులో ఉన్నారు..








# ముగిసిన సింగపూర్ టూర్.. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ బృందం

**సింగపూర్ లో చేసుకున్న కీలక ఒప్పందాలు:**
సింగపూర్ లోని పలు సంస్థల అధ్యయనం, టెక్నాలజీ సహకారం, తెలంగాణకు పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో వెళ్లిన సీఎం రేవంత్ బృందం సింగపూర్ లో పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐటీఈ)తో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన కుదుర్చుకోవటం కీలక పరిణామం. అదే విధంగా హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రూ. 3,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ లో భారీ ఐటీ పార్కు ఏర్పాటుకు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.450 కోట్లతో ఈ పార్కును అభివృద్ధి చేయనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమలు, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

**సింగపూర్ నుంచి దావోస్ పర్యటనకు:**
సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్న సీఎం బృందం ఆదివారం (19 జనవరి 2025) రాత్రి దావోస్ కు బయల్దేరనుంది. సీఎం సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు సోమవారం దావోస్ కు చేరుకుంటారు. దావోస్ లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ టీమ్ దావోస్ పర్యటనకు వెళ్లనుంది. సింగపూర్ పర్యటన విజయవంతం కావటంతో దావోస్ సదస్సుపై భారీ అంచనాలు పెట్టుకుంది.

## తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇస్తాం..

- మొదటి పేజి తరువాయి
రేషన్ కార్డులు ఇవ్వలేదని.. దీంతో 40 లక్షల మంది అనేక సంక్షేమ పథకాలకు దూరమయ్యారన్నారు. రేషన్ కార్డు రాని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత వున్న ప్రతి వ్యక్తి వరకు రేషన్ కార్డులు అందిచేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. విపక్షాలు రేషన్ కార్డులగురించి చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని సూచించారు. పాలకీడు మండలాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేశామన్న మంత్రి ఉత్తమ్ .. జాన్ పహాడ్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఎత్తి పోతల పథకానికి భూమి పరిశీలన పూర్తి అయిందన్నారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే లిఫ్ట్ కు జవహర్ లాల్ నెహ్రూ నామకరణం చేస్తున్నామని తెలిపారు.
జాన్ పహాడ్ సైదులు బాబా దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జనవరి 23,24,25 తేదీల్లో జరిగే ఉర్సు ఉత్సవాల ఏర్పట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ...జాన్ పహాడ్ దర్గా అంటే తనకు ప్రత్యేక అభిమానమని సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రతి ఏటా జరిగే ఉర్సు ఉత్సవాలకు .. హిందువులు.. ముస్లింలతో పాటు లక్షలాదిగా భక్తులు హాజరవుతారని.. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఉర్సు ఉత్సవాలకు రూ. 60 లక్షలు కేటాయించగా... ఇప్పుడు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా.. మంత్రిగా.. దర్గా అభివృద్ధికి కోటి 11 లక్షల రూపాయలను మంజూరు చేశానన్నారు.


## గోవాలో విషాదం.. పారాగ్లైడింగ్ చేస్తూ లోయలో పడి టూరిస్ట్, ఇన్ స్ట్రక్టర్ దుర్మరణం

- కొండ పైనుంచి గాల్లోకి ఎగిరిన కాసేపటికే ప్రమాదం
- తీవ్రగాయాలతో అక్కడికక్కడే చనిపోయిన మహారాష్ట్ర మహిళ, ఇన్ స్ట్రక్టర్
- పారాగ్లైడింగ్ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేవన్న పోలీసులు




**హైదరాబాద్ పెన్ పవర్:**సరదాగా గడిపేందుకు గోవా వెళ్లిన మహారాష్ట్ర మహిళ ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకుంది. పారాగ్లైడింగ్ చేస్తూ లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆ మహిళతో పాటు పారాగ్లైడింగ్ ఇన్ స్ట్రక్టర్ కూడా అక్కడికక్కడే చనిపోయాడు. నార్త్ గోవాలోని కేరి గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుందీ దారుణం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పూణేకు చెందిన శివానీ దాబ్లే గోవా పర్యటనకు వచ్చింది. శనివారం సాయంత్రం పారాగ్లైడింగ్ కోసం కేరి గ్రామ సమీపంలోని ఓ కొండపైకి వెళ్లింది. ఆమెతో పాటు పారాగ్లైడింగ్ కంపెనీకి చెందిన ఇన్ స్ట్రక్టర్ సుమల్ నేపాలీ కూడా ఉన్నారు. ఈ క్రమంలోనే ఇద్దరూ కలిసి పారాగ్లైడింగ్ చేస్తుండగా ప్రమాదం జరిగింది. కొండ పైనుంచి గాల్లోకి ఎగిరిన కాసేపటికే పట్టుతప్పి ఇద్దరూ కింద లోయలో పడ్డారు. దీంతో తీవ్రగాయాలపాలైన శివాని, సుమల్ ఇద్దరూ అక్కడికక్కడే చనిపోయారు. కాగా, పారాగ్లైడింగ్ కంపెనీకి ఎలాంటి అనుమతులు లేవని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు వివరించారు. కంపెనీ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.


## టూల్స్ & గాడ్జెట్స్ : అబ్డామినల్ ఎక్సర్‌సైజ్ కోసం బెస్ట్ రోలర్




**హైదరాబాద్ పెన్ పవర్:**అబ్డామినల్ ఎక్సర్‌సైజ్‌లు చేయడానికి కొంతమంది రోలర్లను వాడుతుంటారు. అలాంటివాళ్లకు ఇది చాలా ఉపయోగపడుతుంది. లైఫ్‌లాంగ్ అనే కంపెనీ ఈ అబ్స్ రోలర్‌ని తీసుకొచ్చింది. డ్యూయల్ వీల్ డిజైన్‌తో తయారుచేయడం వల్ల స్మూత్ మోషన్స్ ఉంటాయి. అబ్స్, ఆర్మ్స్, చెస్ట్, షోల్డర్స్, బ్యాక్ ఎక్సర్‌సైజ్‌లకు ఇది బెస్ట్ చాయిస్. ఇందులో స్పెషాలిటీ ఏంటంటే.. దీనికి ప్రత్యేకంగా ఒక ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉంటుంది. అందులో ఎంతసేపటి నుంచి ఎక్సర్‌సైజ్ చేస్తున్నామో చూసుకోవచ్చు. టార్గెట్ పెట్టుకుని వర్కవుట్స్ చేసేవాళ్లకు ఈ టైమర్ బాగా ఉపయోగపడుతుంది. దీనికి ఫోన్ హెూల్డర్ కూడా ఉంటుంది. అందులో ఫోన్ పెట్టుకుని వీడియోలు చూస్తూ.. ఎక్సర్‌సైజ్ చేయొచ్చు.

## అమెరికా అధ్యక్ష బాధ్యతల తర్వాత భారత్‌లో డొనాల్డ్ ట్రంప్ పర్యటన?

- అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం
- భారత్ పర్యటనపై సలహాదారులతో చర్చించిన ట్రంప్
- ఆ తర్వాత చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశం



**హైదరాబాద్ పెన్ పవర్:**డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా మరికొన్ని గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ట్రంప్ భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ అనంతరం చైనాలో పర్యటించనున్నారని తెలుస్తోంది. భారత్ లో పర్యటించే అంశంపై ట్రంప్ సలహాదారులతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో త్వరలో వైట్ హౌస్‌లో జరగనున్న దేశాధినేతల సమావేశానికి భారత ప్రధాని మోదీని ట్రంప్ ఆహ్వానించనున్నారు. ఈ సమావేశం తర్వాత ట్రంప్ భారత పర్యటన ఉండనుందని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# పులియ బెట్టిన ఆహారం తింటే ఆరోగ్యానికి మంచిదేనా.. డైటీషియన్లు ఏం చెబుతున్నారంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:**చాలా మంది ఉదయం బ్రేక్ ఫాస్ట్ గా ఇడ్లీ తింటుంటారు. సామాన్యులనుంచి సెలబ్రిటీల వరకు ఇడ్లీలను ఇష్టంగా తింటారు. కొందరైతే ఎన్ని రోజులు పెట్టినా.. ఇడ్లీలు వద్దనుకుంటా ఆరగిస్తుంటారు. దీని వల్ల మేం ఆరోగ్యంగా ఉన్నాం..పొట్టలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా రోజంతా హ్యాపీగా గడిచిపోతుందని చెప్పడం తరుచుగా వింటుంటాం..ఇడ్లీలు ప్రేగులకు ఆరోగ్యాన్ని అందించే ఫుడ్ మాత్రమే కాదు..రోగనిరోధక వ్యవస్థకు సపోర్టు చేస్తుంది..దీనికి కారణం.. ఇడ్లీలు రాత్రంతా పులియబెట్టిన పిండితో తయారు చేయడమే..

పులియబెట్టిన పదార్థాలతో తయారు చేసిన అల్పాహారం వల్ల ఆరోగ్యకరమైన ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని డైటీషియన్లు చెబుతున్నారు. కనీసం రెండు వారాల పాటు రోజు బ్రేక్ ఫాస్ట్ పులియబెట్టిన ఆహారం తింటే కలిగి ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయంటున్నారు. పులియబెట్టిన ఆహారం జీర్ణక్రియను మెరుగుపర్చడం, పోషకాల శోషణను పెంచడం, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుందంటున్నారు డైటీషియన్లు. పులియ బెట్టిన ఆహారంలో ప్రోబయోటిక్స్ ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం అల్పాహారం క్రమంగా 2 వారాల పాటు తీసుకుంటే కడుపులో మంటను కూడా తగ్గిస్తుందంటున్నారు. గట్,–మెదడు కనెక్షన్ ద్వారా మానసిక ఆరోగ్యానికి తోడ్పడుదంటున్నారు.

**ఆరోగ్య ప్రయోజనాలు**

పులియబెట్టిన ఆహారాలు జీర్ణక్రియ, పోషకాల శోషణలో కీలక పాత్ర పోషిస్తున్న గట్ మైక్రోబయోటా వైవిధ్యాన్ని పెంచడమే కాకుండా, క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మంచి ప్రేగు కదలికలు, ఉబ్బరం తగ్గడం, రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అవుతుందని అంటున్నారు. పులియబెట్టిన ఆహారం శోథ నిరోధక లక్షణాలు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే గట్,–మెదడు కనెక్షన్‌పై వాటి ప్రభావం కారణంగా మానసిక స్థితి,మానసిక శ్రేయస్సును సానుకూలంగా ప్రభావితం చేస్తుందంటున్నారు.

**ఆరోగ్య ప్రమాదాలు ఉన్నాయా?**

పులియబెట్టిన ఆహారాలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందజేస్తుండగా వాటిని ఇష్టంగా తీసుకోకపోతే కొన్ని ప్రమాదాలు ఎదురవుతాయని డైటీషియన్లు చెబుతున్నారు. మిసో ,సౌర్‌క్రాట్ వంటి అనేక పులియబెట్టిన ఆహారాలలో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇవి అధికంగా తీసుకుంటే రక్తపోటు పెరిగే అవకాశం ఉంటుంది. ప్రోబయోటిక్స్‌తో పడని వారికి పేగు ఉబ్బరం లేదా గ్యాస్‌తో సహా జీర్ణ సంబంధ సమస్యలు కలగవచ్చు. ముఖ్యంగా పెరుగు వంటి పాలతో చేసిన ఆహారంలో ఇరిటేషన్ కలిగిస్తాయంటున్నారు. కిణ్వప్రక్రియ సరిగ్గా లేని పులియ బెట్టిన ఆహారం అనారోగ్యానికి దారి తీస్తుందంటున్నారు. ఇంట్లో తయారు చేసిన పులియబెట్టిన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం

## డీఎంకే పార్టీలో చేరిన నటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య

సీఎం స్టాలిన్ సమక్షంలో డీఎంకే కండువా కప్పుకున్న దివ్య సత్యరాజ్

దివ్యకు సాదరంగా పార్టీలోకి స్వాగతం పలికిన స్టాలిన్

డీఎంకే మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ అన్న దివ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రముఖ సినీ నటుడు సత్యరాజ్ కుమార్తె దివ్య సత్యరాజ్ అధికార డీఎంకే పార్టీలో చేరారు. ఇవాళ చెన్నైలో దివ్య... ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సమక్షంలో డీఎంకే కండువా కప్పుకున్నారు. దివ్యకు డీఎంకే పార్టీలోకి సీఎం స్టాలిన్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం దివ్య మాట్లాడుతూ, తాను చిన్నప్పటి నుంచి డీఎంకే విధానాల పట్ల ఆకర్షితురాలియ్యానని, ప్రజా సేవపై ఆసక్తితోనే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడించారు. కాగా, దివ్య ఫుడ్ న్యూట్రిషనిస్టుగా పనిచేస్తున్నారు. ఈ అంశాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. తాను న్యూట్రిషనిస్టునని, డీఎంకే ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే పార్టీ అని... ఆ పార్టీలో చేరడానికి ఇది కూడా ఓ కారణమని అన్నారు. డీఎంకే మహిళలకు గౌరవం ఇచ్చే పార్టీ అని కొనియాడారు.

కాగా, దివ్య సత్యరాజ్ 2019 ఎన్నికల సమయంలోనే స్టాలిన్ ను కలిశారు. దాంతో ఆమె రాజకీయాల్లోకి వస్తారంటూ అప్పట్లోనే ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే అది మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని నాడు సత్యరాజ్ కుటుంబం పేర్కొంది.

## రైల్వే బెడ్ షీట్లు తీసుకెళుతూ పట్టుబడ్డ ప్రయాణికుడు.

లగేజీ చెక్ చేసి అన్నింటినీ రికవరీ చేసిన రైల్వే ఉద్యోగులు

ఇదేం కక్కుర్తి అంటూ మండిపడుతున్న నెటిజన్లు

ప్రయాణికులు బెడ్ షీట్లు ఎత్తుకెళితే కోచ్ అటెండెంట్ జీతంలో కోత

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏసీ కోచ్ లో ప్రయాణించే వారి కోసం రైల్వే శాఖ దుప్పట్లు, బెడ్ షీట్లను అందుబాటులో ఉంచుతుంది.. ప్రయాణంలో వాటిని ఉపయోగించుకుని అక్కడే వదిలేయాలి. కానీ ఓ ప్రయాణికుడు మాత్రం వాటిని తన బ్యాగులో పెట్టుకుని తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. కోచ్ లో బెడ్ షీట్లు కనిపించకపోవడంతో అటెండెంట్ వారిని ఆపి లగేజీ తనిఖీ చేయగా.. బ్యాగులో నుంచి బెడ్ షీట్లు, దుప్పట్లు, టవల్స్ బయటపడ్డాయి. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్ లో చోటుచేసుకుందీ ఘటన. లగేజీ తనిఖీ చేస్తున్న వ్యవహారాన్ని వీడియో తీసి రైల్వే ఉద్యోగి ఒకరు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ వీడియో కాస్తా వైరల్ గా మారింది.




సదరు ప్రయాణికుడి తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఇదేం కక్కుర్తి పనంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన వస్తువులు ఏవైనా తమవే అనుకునే వారి సంఖ్య ఎక్కువే ఉందంటూ మరికొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ట్విట్టర్ లో వైరల్ గా మారిన ఈ వీడియోపై ఓ యూజర్ స్పందిస్తూ.. రైల్వే శాఖకు నష్టాలు ఎలా వస్తున్నాయో బహుశా అధికారులకు ఇప్పుడు అర్థమై ఉంటుందని భావిస్తున్నా అంటూ కామెంట్ చేశాడు. మరికొందరు మాత్రం ఈ ఘటన సిగ్గుచేటని, మన సౌకర్యం కోసం ఉంచిన వస్తువులను ఇలా దొంగతనం చేయడం సరికాదని కామెంట్ చేస్తున్నారు.

**ప్రయాణికులు బెడ్ షీట్లు ఎత్తుకెళితే ఏం జరుగుతుంది..?**

ఏసీ కోచ్ లకు ప్రతీ దానికీ ఓ అటెండెంట్ ను రైల్వే శాఖ నియమిస్తుంది. రైల్వే కాంట్రాక్టర్ తరఫున ఓ తాత్కాలిక ఉద్యోగి కోచ్ అటెండెంట్ గా సేవలందిస్తాడు. ప్రయాణికులు సౌకర్యవంతంగా గమ్యం చేరేందుకు సాయం చేస్తాడు. ప్రయాణికులు బెడ్ షీట్లను వెంట తీసుకెళితే ఆ బెడ్ షీట్ సహా కోచ్ లో ఏ వస్తువు పోయినా దాని ఖరీదును సదరు కోచ్ అటెండెంట్ జీతంలో నుంచి కాంట్రాక్టర్ కట్ చేసుకుంటాడు. తమకు వచ్చే జీతమే తక్కువ.. అందులో మళ్లీ ఇలా చోరీకి గురైన వస్తువుల ఖరీదు మినహాయిస్తే కుటుంబాన్ని పోషించుకోవడం తమకు కష్టమవుతుందని కోచ్ అటెండెంట్లు వాపోతున్నారు.

# కులగణనసర్వే కరెక్ట్ గా జరిగిందా? అసలు చేసినట్లే అనిపించలేదే సామీ?

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు. అయితే కులగణనలో ఖచ్చితత్వం ఎంత? అన్న దానిపైనే ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు. అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు. కొందరు పొలాలు, ఆస్తులను దాచి ఉంచారన్న కామెంట్స్ కూడా వినిపించాయి. ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి. అదే సమయంలో సిబ్బంది కూడా తూతూమంత్రంగా చేసిన ఈ సర్వే ప్రాతిపదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తే ఎలా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది.




### సర్వేలో ఖచ్చితత్వం ఎంత?

కులగణన లో అనేక ప్రశ్నలు వేశారు. యాభైకి పైగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడంలో సర్వే సిబ్బంది యాంత్రికంగానే వ్యవహరించారు. కనీసం వారి ఆదాయం గురించి కూడా ఆరా తీయలేదు. దీనివల్ల అనర్హులు ఎక్కువ మంది తెలుపు రంగు రేషన్ కార్డులు పొందే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు. దానికి నిబంధనలు వేరుగా ఉంటాయి. ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పుడు తెలంగాణ జరిగిన కులగణన వల్ల ఖచ్చితమైన సమాచారం వచ్చిందన్న నమ్మకం ఎవరికీ లేదు. మరి దాని ప్రాతిపదికన ఎలా రేషన్ కార్డులు మంజూరు చేస్తారన్న ప్రశ్నకు పాలకుల వద్ద సమాధానం లేదు.

### పాతరేషన్ కార్డులు తొలగించమంటూ...

పాత రేషన్ కార్డులను కూడా తొలగించే ప్రసక్తి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 26 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగనుంది. రేషన్‌కార్డుల ఫైనల్ లిస్ట్ ను దాదాపు అధికారులు సిద్ధం చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. కొత్తగా ఆరున్నర లక్షల రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను కూడా గ్రామసభలో నిర్ధారించి రేషన్‌కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని చెబుతున్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కూడా ప్రకటన చేసింది. అయితే

అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని, అనవసరంగా ప్రజాధనం దుర్వినియోగం చేసేలా కేవలం కులగణన సర్వేపై ఆధారపడవద్దన్న సూచనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రక్రియ సజావుగా సాగుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# బెంగళూరులో మాంసం విక్రయాలు బంద్.. రీజన్ ఇదే




**హైదరాబాద్ పెన్ పవర్:**కర్ణాటక రాజధాని బెంగళూరులో మాంసం విక్రయాలపై ప్రభుత్వంనిషేధం విధించింది. బెంగళూరులో వచ్చే నెల 10వ తేద నుంచి 14వ తేదీ వరకూ ఈ ఎయిర్ షో జరుగుతుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎయిర్ షో నిర్వహణను తీసుకున్న ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అందులో భగంగా బెంగళూరు మహా నగర పాలక సంస్థ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. యలహంక ఎయిర్ ఫోర్స్ స్టేషన్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మాంసం దుకాణాలను మూసివేయాలని నిర్ణయించింది. ఎయిర్ ఫోర్స్ స్టేషన్ కు ఆనుకుని ఉన్న పదమూడు కిలోమీటర్ల పరిధిలో ఎక్కడా మాంసం విక్రయాలు జరపకూడదని ఆదేశాలు జారీ చేసింది.

### %మాంసహారం పై నిషేధం...

మటన్, చికెన్ తో పాటు ఇతర ఎటువంటి విక్రయాలను నిషేధిస్తున్నట్లు పేర్కొంది. చివరకు మాంసాహారాన్ని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని హోటళ్లలో కూడా వండరాదని ఉత్తర్వుల్లో పేర్కొంది. హోటళ్లు, రెస్టారెంట్లు ఈ ఆదేశాలను అమలు చేయాలని, ఉత్తర్వులను ధిక్కరిస్తే భారీగా జరిమానా విధిస్తామని, అంతే కాదు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ ఆంక్షలు ఈ నెల 23వ తేదీ నుంచి ఫిబ్రవరి 17వ తేదీ వరకూ అమలులో ఉంటాయని బెంగళూరు మహా నగర పాలకసంస్థ అధికారులు తెలిపారు. అంటే నెల రోజుల పాటు యలహంకలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్ చుట్టూ పదమూడు కిలో మీటర్ల పరిధిలో మాంసం విక్రయాలు ఉండకూడదని చెప్పింది.

### ఎయిర్ షో జరుగుతున్నందున...

అయితే ఇందుకు బలమైన కారణాలు కూడా ఉన్నాయి. ఎయిర్ షోలో అనేక విమానాలు ఆకాశంలో విన్యాసాలు చేస్తాయి. ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. అనేక ఎయిర్ ఫోర్స్ కు చెందిన విమానాలు విన్యాసాలు చేస్తాయి. ఈ సందర్భంగా ఆకాశంలో పక్షులు రాకుండా చేసేందుకు బెంగళూరు కార్పొరేన్ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎయిర్ ఫోర్స్ అధికారుల సూచన మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. మాంసం విక్రయాలు జరిగితే అక్కడకు పక్షులు వచ్చి వాలి ఆ పరిధిలో ఆకాశంలో ఎగిరితే అది ప్రమాదాలకు దారి తీసే అవకాశముందని భావించి ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. గద్దలు, డేగలు వంటివి తగిలితే ప్రమాదాలు జరిగే అవకాశముందని భావించి ముందస్తుగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎయిర్ షో జరిగే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు చెబుతున్నారు.

## రెండు నెలల పాటు జరిగే...
## కొమురవెల్లి మల్లన్న జాతర ప్రారంభం



**హైదరాబాద్ పెన్ పవర్:**కొమురవెల్లి మల్లన్న జాతర ఆదివారం ప్రారంభమైంది. సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. రెండు నెలల పాటు ఈ జాతర జరగనుంది. సంక్రాంతి పండుగ తర్వాత మొదటి ఆదివారం కావడంతో మల్లికార్జున స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈరోజు ప్రారంభమైన జాతర ఉగాదికి ముందు వచ్చే ఆదివారం (మార్చి 23న) ముగియనుంది.

ఈ ఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పిస్తారు. పట్నం వేసి స్వామి వారి కల్యాణం జరిపించి మొక్కు తీర్చుకుంటారు. తెలంగాణ, ఏపీతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా వేలాది భక్తులు తరలి వస్తారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాజగోపురం పక్కన ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వాటిపై చలువ పందిళ్లు వేయించారు. కొత్తగా నిర్మించిన ప్రసాదాల విక్రయం, ఆర్జిత సేవల రసీదుల అందజేత కేంద్రం వద్ద పక్కా క్యూలైన్లు నిర్మించారు.

# మహా కుంభమేళాలో గోల్డెన్ బాబా




**హైదరాబాద్ పెన్ పవర్:**మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుంచి సాధువులు, సన్యాసులు ప్రయాగ్ రాజ్ కు విచ్చేస్తున్నారు. కుంభమేళాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఐఐటీ బాబా, కాంటేవాలా బాబా, రుద్రాక్ష్ బాబా.. ఇలా వెరైటీ బాబాలు భక్తులకు దర్శనమిస్తున్నారు. తాజాగా కుంభమేళాలో గోల్డెన్ బాబా సందడి చేస్తున్నారు. కేరళకు చెందిన ఈ బాబా ఒళ్లంతా బంగారమే.. ఏకంగా ఆరు కిలోల ఆభరణాలను ఆయన ధరిస్తారు. ఈ గోల్డెన్ బాబా ఇప్పుడు కుంభమేళాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారారు.

గోల్డెన్ బాబా అసలు పేరు మహా మండలేశ్వర్ నారాయణానంద్ గిరి మహరాజ్.. నిరంజనీ అఖాడాకు చెందిన ఈ బాబా కేరళలోని సనాతన ధర్మ ఫౌండేషన్ కు చైర్మన్ గా సేవలందిస్తున్నారు. తన ఒంటిపై ధరించిన బంగారు ఆభరణాల గురించి వివరిస్తూ.. వివిధ దేవతలకు గుర్తుగా ఈ నగలను గత పదిహేనేళ్లుగా ధరిస్తున్నట్లు చెప్పారు. రుద్రాక్షలు, పగడాలు, రూబీలు, నీలమణులు, పచ్చలు పొదిగిన ఈ నగల నుంచి తనకు పాజిటివ్ ఎనర్జీ వస్తుందని తెలిపారు. శ్రీ యంత్రంతో పాటు నగలను తాను చేసే పూజల్లోనూ వినియోగిస్తానని చెప్పారు.

## ఏనుగుల దాడిలో టీడీపీ నేత మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుపతి జిల్లాలో ఏనుగులదాడిలో టీడీపీ నేత మృతి చెందారు. చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన రాకేష్ చౌదరి మరణించారు.

తిరుపతి జిల్లాలో ఏనుగులదాడిలో టీడీపీ నేత మృతి చెందారు. చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన రాకేష్ చౌదరి మరణించారు. ఏనుగుల దాడిలో టీడీపీ నాయకుడు మారుపూరి రాకేష్ చౌదరి మృతి చెందారని పోలీసులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఏనుగుల గుంపు వచ్చి రాకేష్ చౌదరిపై దాడి చేయడంతోనే మరణించాడని పోలీసులు పేర్కొన్నారు.

**చంద్రబాబుకు సన్నిహితుడిగా...**

రాకేష్ చౌదరి ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి అత్యంత సన్నిహితులు అని గ్రామస్థులు చెబుతున్నారు. చిన్న వయసు నుండి పార్టీ కి కష్టపడి పని చేసి నారావారిపల్లె ఉపసర్పంచ్ గా, మరియు చంద్రగిరి మండలం ఐ టి డి పి అధ్యక్షులు గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రాకేష్ చౌదరి మరణంతో కీలక నేతను టీడీపీ కోల్పోయినట్లయిందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

## చూర్ణం వెంకటస్వామి మరణం కొర్విపల్లి గ్రామానికి తీరనిలోటు

**హైదరాబాద్ పెన్ పవర్:**మెదక్ జిల్లా కొర్విపల్లి గ్రామానికి చెందిన చూర్ణం వెంకటస్వామి మరణం మా గ్రామానికి ఒక మంచి మనసున్న వెంకటస్వామి ని కోల్పోయామని ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గ్రామంలో అందరితో మమేకమై కష్టాలలో బాధలలో, సుఖాలలో కూడా కుల మతం అనే భేదంలేకుండా అందరితో కలిసిమెలిసి ఉంటూ, పాల్గొనేవారు, వారు మా మధ్యలో లేకపోవడంతో, ఒక మంచి మనసున్న వ్యక్తిని మాతో వేసిన ప్రతి అడుగు, వెలుగై నాకు దారి చూపాయి అలాంటి వ్యక్తిని కోల్పోయమనారు, వారి రూపం మాలో ప్రేమనురాగాలు మాలో ఎల్లప్పుడూ ఉంటాయని వారు కోరారు, వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, తెలిపారు, ఈ కార్యక్రమంలో కొర్విపల్లి ప్రజలు పాల్గొన్నారు %జుఅం

## చూర్ణం వెంకటస్వామి మరణం కొర్విపల్లి గ్రామానికి తీరనిలోటు


**హైదరాబాద్ పెన్ పవర్:**మెదక్ జిల్లా కొర్విపల్లి గ్రామానికి చెందిన చూర్ణం వెంకటస్వామి మరణం మా గ్రామానికి ఒక మంచి మనసున్న వెంకటస్వామి ని కోల్పోయామని ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ, గ్రామంలో అందరితో మమేకమై కష్టాలలో బాధలలో, సుఖాలలో కూడా కుల మతం అనే భేదంలేకుండా అందరితో కలిసిమెలిసి ఉంటూ, పాల్గొనేవారు, వారు మా మధ్యలో లేకపోవడంతో, ఒక మంచి మనసున్న వ్యక్తిని మాతో వేసిన ప్రతి అడుగు, వెలుగై నాకు దారి చూపాయి అలాంటి వ్యక్తిని కోల్పోయమనారు, వారి రూపం మాలో ప్రేమనురాగాలు మాలో ఎల్లప్పుడూ ఉంటాయని వారు కోరారు, వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, తెలిపారు, ఈ కార్యక్రమంలో కొర్విపల్లి ప్రజలు పాల్గొన్నారు
ఆర్థిక సహాయం అందజేత.

## బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏల చంద్రశేఖర్ సౌజన్యంతో.

**హైదరాబాద్ పెన్ పవర్:**భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఏల చంద్రశేఖర్ ఆర్థిక సహాయం. ఇటీవల రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో పోలీసు అక్రమ కేసుకు మనస్తాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న రాపోలు రమ్య (భర్త) నరేష్ గార్లకు పదివేల ఆర్థిక సహాయాన్ని మృతురాలు ఇంటికి వెళ్లి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోళ్ల సుదర్శన్ మరియు మండల నాయకులు బచ్చు శ్రీనివాస్ , రేగురి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి, అమనగంటి శివ, బుంగమంట్ల పెద్ద మహేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో మీ చేతుల్లో రేషన్ కార్డులు... మీరు అర్హులేనా? తెలుసుకోవాలని ఉందా?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమయింది. ఇప్పటికే అధికారులు వెరిఫికేషన్ ప్రారంభించారు. తెలంగాణ వ్యాప్తంగా సర్వే చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న వారికి ఈ దఫా రేషన్ కార్డు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తుంది. పేదలు ఎప్పటి నుంచో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకుందామని భావించినా పదేళ్ల నుంచి దానికి అవకాశం లభించలేదు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ముడి పడి ఉండటంతో పాటు రేషన్ కార్డుతో బియ్యం, పంచదార వంటివి అందుతుండటంతో పాటు ఆరోగ్య శ్రీ సేవలు లభించడం, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్ తదితర పథకాలు అందాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం.




**యమా డిమాండ్...**

తెల్ల రంగు రేషన్ కార్డుకు యమా డిమాండ్ ఉంది. రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా ఈ కార్డుతోనే లభించనున్నాయి. అయితే ఇందుకోసం ఇప్పటికే సర్వే ప్రారంభించారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల 26వ తేదీ నుంచి జారీ చేయడం ప్రారంభిస్తారు. ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ అభ్యంతరాలు స్వీకరించి గ్రామసభలద్వారా లబ్దిదారులను నిర్ణయించే ప్రక్రియను చేపట్టారు. గ్రామ సభల్లో వచ్చే అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత మాత్రమే తుది జాబితాను సిద్ధం చేయనున్నామని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

**హైదరాబాద్ లోనే అత్యధికంగా..**

ఇప్పటి వరకూ అందిన సమాచారం మేరకు తెలంగాణలో 6.68 లక్షల మందికి కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రాథమికంగా అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. గత ఏడాది నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా కార్డులను జారీ చేసే ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. హైదరాబాద్ లోనే అత్యధికంగా తెలుపు రంగు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి ఇప్పటికే రేషన్ కార్డుల లబ్దిదారులను గుర్తించినట్లు తెలిసింది. దాదాపు 90 వేల మంది హైదరాబాద్ నగరంలోని వారికే రేషన్ కార్డులు మంజూరు చేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. మొత్తం మీద మరో వారం రోజుల్లో రేషన్ కార్డు మీ చేతుల్లో ఉంటుందని ప్రభుత్వ వర్గాలు భరోసా ఇస్తున్నాయి.

# తీరప్రాంతానికి ఇక ప్రయాణం మరింత సులువు.. నాలుగు లేన్ల రహదారికి లైన్ క్లియర్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ లో జాతీయ రహదారి విస్తరణ పనులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. %చీం 167–ా% విస్తరణ ప్రాజెక్ట్ కు ఓకే చెప్పింది. వాడరేవు-పిడుగురాళ్ల మధ్య నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనుంది. ఇందుకోసం 1,064.24 కోట్ల వ్యయం అవుతుందని ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారు. మొత్తం 85 కిలోమీటర్లను నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించాలని నిర్ణయించారు. దీంతో చీరాల వైపు వెళ్లేవారికి సులువుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ప్రయాణం సులువుగా మారడమే కాకుండా ప్రమాదాల సంఖ్య కూడా తగ్గే ఛాన్స్ ఉంటుంది.

**సముద్ర ఉత్పత్తుల ఎగుమతులకు...**

నెకరికల్లు వద్ద అదంకి–నార్కెట్పల్లి రోడ్, చీరాల వద్ద %చీం% 216, చిలకలూరిపేట వద్ద %చీం% 16కి అనుసంధానం చేస్తూ ఈ రహదారి విస్తరణ పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకుంది. 18 కిలోమీటర్ల మేరకు కొత్త రోడ్డు వాడరేవు నుండి ఈపురిపాలెం వరకు.బైపాస్ రోడ్లు నిర్మాణం జరుగుతంది. పర్చూరు, తిమ్మరాజుపాలెం, చిలకలూరిపేట వద్ద బైపాస్లు ఉంటాయని పేర్కొన్నారు. దీనివల్ల చీరాల నుండి సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహం లభిస్తుందని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. .

**టూరిజం కూడా...**

బాపట్ల–వాడరేవు మధ్య బీచ్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. కోస్తా తీర ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ ఈ జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా ఏర్పడుతుందని భావిస్తున్నారు. రహదారులు బాగా ఉండి, సులువుగా ప్రయాణం చేసే వీలుంటే పర్యాటకుల సంఖ్య కూడా పెరిగి ఆదాయం కూడా గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయి. పల్నాడులో 277.79 హెక్టార్లు, బాపట్లలో 103 హెక్టార్లు, మౌలిక వసతుల కల్పన, ట్రాఫిక్ ను తగ్గించడానికి మరియు కనెక్టివిటీ మెరుగుపర్చడానికి బైపాస్‌లు, సర్వీస్ రోడ్లు, బ్రిడ్జిల ప్రణాళిక ను సిద్ధం చేశారు. సో కోస్తా తీర ప్రాంతవాసులకు ఇది గుడ్ న్యూస్ అని చెప్పాలి.

# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:**రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం  అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యచందన , సీఈఓ నాగలక్ష్మి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు ,  వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు, ఎంపీవో లు ,మున్సిపల్ కమిషనర్, లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజ పాలన  గ్రామ సభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని,  గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని  స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని  ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజా పాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.

ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటి లోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో  కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు,  ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు.

జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరి కి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని  తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని  ఆన్నారు.

# లోతు వాగు పనులను పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే పాయం...

**హైదరాబాద్ పెన్ పవర్:**

అశ్వాపురం మండలం తుమ్మల చెరువు గ్రామ పంచాయతీ సమీపంలో నిర్మించి నటువంటి లోతు వాగు పనులను పరిశీలించిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతు వాగు పై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా గిరిజనులు వర్షాకాలం రాకపోకలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని దానిలో భాగంగా సుమారు 2 కోట్ల యాభై లక్షల రూపాయలతో నిధులు మంజూరు చేయడం జరిగిందని. వంతెన నిర్మాణం వేగవంతంగా పనులు నిర్మించాలని సంబంధిత గుత్తేదారుకు తెలియజేస్తూ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ  చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు, విలేకరులు,యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో న్యూ మణికంఠ స్టేషనరీ జనరల్ స్టోర్ ప్రారంభం.

స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించినారు.

**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.

న్యూ మణికంఠ స్టేషనరీ అండ్ జనరల్ స్టోర్  బుక్స్ షాపు ప్రారంభోత్సవం.

ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించినారు.

షాపు ఓనర్ ఉలిపే మల్లేశం కవిత మాట్లాడుతూ.

మా షాపులో సరసమైన ధరలకు, స్కూల్ విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు, నోట్ బుక్స్ లు,  స్కూల్ బ్యాగులు,కాలేజీ బ్యాగులు,స్టడీ మెటీరియల్స్,స్పోర్ట్స్ మెటీరియల్, ఆఫీసు మెటీరియల్స్, నాణ్యమైన వస్తువులు హెూల్సేల్ రేటుకు అమ్మబడునని షాపు ఓనర్ మాట్లాడినారు.  మండల నాయకులు జిల్లా నాయకులు, కురుమ సంఘం అధ్యక్షులు  కూనపురి శంకర్, సాయిని యాదగిరి  ఎమ్మె లింగయ్య కొమురయ్య,నాతాల గూడెం గ్రామస్తులు జట్ట  నరసింహ ఎమ్మే  లక్ష్మయ్య ఉల్లిపే కృష్ణ నారి మల్లేశం బాలం నరసింహ మోటి నరసింహ  పల్సం వెంకటేష్ రాజయ్య పాల్గొన్నారు.రూరు నుండి అప్పిరెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డును మరమ్మతు చెయ్యాలి.

## మండల నాయకులు బండారు మైపాల్ రెడ్డి.

**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరూరు గ్రామం నుండి అప్పిరెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయం రోడ్డు అద్వాన పరిస్థితి ఉన్నందున ప్రయాణికులకు బ్యాంకుకు వచ్చే అధికారులకు కస్టమర్లకు ఇబ్బందిగా ఏర్పడుతుంది కెనరా బ్యాంకు కు రావాలంటే చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దయచేసి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి.

రోడ్డును మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి జినుకల మల్లేశం మాజీ సర్పంచ్ చెమ్మయ్య ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి పాల్గొన్నారు.

## ఈనెల 21న వలిగొండ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారం.



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వలిగొండ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ మాట్లాడుతూ.

ఈనెల 21న వలిగొండ మార్కెట్ హాల్లో వలిగొండ మరియు రామన్నపేట కి  సంబంధించిన పాలకమండలి ప్రమాణ స్వీకారం ఉంటుందని ముఖ్య అతిథులు జిల్లా మంత్రివర్యులు హాజరవుతారని వలిగొండ మండల ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భోజనం చేశాక ఇలా చేస్తే... బరువు తగ్గడం ఈజీ!

- మారిన జీవన శైలితో బరువు పెరిగిపోతున్నవారు ఎందరో...!
- సమస్యను గుర్తించి బరువు తగ్గేందుకు తీవ్రంగా ప్రయత్నాలు
- చిన్న జాగ్రత్తలు, అలవాట్లతో సులువుగా బరువు తగ్గొచ్చని చెబుతున్న నిపుణులు



హైదరాబాద్ పెన్ పవర్:ఇటీవలికాలంలో చాలా మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. వ్యాయామం లేని సెడెంటరీ జీవన శైలి, జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ వంటివి శరీరంలో కొవ్వు పేరుకుపోయేందుకు కారణం అవుతున్నాయి. అధిక బరువు కారణంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు ముసురుకుంటున్నాయి. దీనిని గుర్తించి బరువు తగ్గేందుకు ఎంతో మంది తంటాలు పడుతున్నారు. అలాంటి వారు కొన్ని చిన్న జాగ్రత్తలు, అలవాట్లతో సులువుగా బరువు తగ్గేందుకు వీలవుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా భోజనం చేసిన తర్వాత వీటిని పాటిస్తే మంచి ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు.

**హెర్బల్ టీ తాగడం...**

భోజనం చేసిన కొంత సేపటి తర్వాత కెఫిన్ ఉండని హెర్బల్ టీ తాగడం బరువు తగ్గేందుకు తోడ్పడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చమోమైల్ (గడ్డి చామంతి), పుదీనా టీ వంటివి తీసుకోవాలని... ఇవి శరీరానికి విశ్రాంతి భావన ఇస్తాయని, మంచి నిద్రకూ తోడ్పడతాయని వివరిస్తున్నారు.

**చక్కెర ఉండే పదార్థాలకు దూరం...**

భోజనం తర్వాత ఐస్ క్రీమ్ లు, ఇతర చక్కెర ఉండే పదార్థాలకు కచ్చితంగా దూరంగా ఉండాలి. దానికి బదులు ఏవైనా పండ్లు వంటివి తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గేందుకు ఇది తోడ్పడుతుందని వివరిస్తున్నారు.

**డీప్ బ్రీతింగ్ ప్రాక్టీస్ చేయండి**

భోజన సమయానికి ముందు ఐదు, పది నిమిషాల పాటు డీప్ బ్రీతింగ్ ను ప్రాక్టీస్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎక్కడైనా కుదురుగా కూర్చుని, దీర్ఘంగా శ్వాస తీసుకుని, మెల్లగా వదులుతూ ఉండాలని చెబుతున్నారు. ఇది శరీరంలో ఒత్తిడిని, హార్మోన్లను నియంత్రిస్తుందని... అతిగా తినడాన్ని అడ్డుకుంటుందని, బరువు తగ్గేందుకు తోడ్పడుతుందని వివరిస్తున్నారు.

**మెల్లిగా 10%-%15 నిమిషాల పాటు నడవడం...**

భోజనం చేసిన తర్వాత మెల్లగా పది, పదిహేను నిమిషాలు వాకింగ్ చేయడం వల్ల ఆహారం బాగా జీర్ణం అవుతుందని... శరీరంలో మెటబాలిజం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల కడుపు ఉబ్బరం వంటివీ తగ్గుతాయని వివరిస్తున్నారు. భోజనం తర్వాత వాకింగ్ వల్ల రక్తంలో షుగర్ స్థాయిలు నియంత్రణలోకి వస్తాయని పేర్కొంటున్నారు.

**భోజనం చేయగానే వంట గదిని క్లోజ్ చేయండి...**

వినడానికి ఇది ఫన్నీగా ఉన్నా చాలా మంచి అలవాటు అని నిపుణులు చెబుతున్నారు. రాత్రి వీలైనంత త్వరగా భోజనం చేసి, ఆ వెంటనే వంటగదిని, ఫ్రిడ్జ్ ను క్లోజ్ చేయాలని సూచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి భోజనం తర్వాత మంచి నీళ్లు మినహా ఎలాంటి ఆహారం, పానీయాలు తీసుకోకుండా ఉండాలని స్పష్టం చేస్తున్నారు. ఇది నోటిపై అదుపుకోసం, బరువు తగ్గడానికి తోడ్పడుతుందని వివరిస్తున్నారు. అయితే షుగర్ వంటి సమస్యలు ఉన్నవారికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఉంటుందని చెబుతున్నారు.

**ఫోన్, కంప్యూటర్, టీవీ... అన్ని రకాల స్క్రీన్లకు దూరంగా ఉండండి**

భోజనం తర్వాత ఫోన్, కంప్యూటర్, టీవీ... ఇలా అన్ని రకాల స్క్రీన్లకు దూరంగా ఉండాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఆ సమయంలో పుస్తకాలు చదవడం, మెడిటేషన్ చేయడం వంటివి అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల నిద్రలో నాణ్యత పెరిగి, శరీరంలో ఒత్తిడి తగ్గి... బరువును నియంత్రణలో ఉంచుకునేందుకు తోడ్పడుతుందని స్పష్టం చేస్తున్నారు.

**భోజనం తర్వాత బ్రష్ చేసుకోండి**

భోజనం చేసిన కాసేపటి తర్వాత బ్రష్ చేసుకోవడం వల్ల ఇంకా ఏమైనా తినాలన్న కోరిక తగ్గిపోతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం తీసుకోవడం పూర్తయింది, ఇక నిద్రపోవడమే తరువాయి అని మెదడు సంకేతాలు ఇస్తుందని... బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి అలవాటు అని వివరిస్తున్నారు.

# పొద్దున్నే ఇలా చేస్తే మెదడు షార్ప్ అవుతుందట!



హైదరాబాద్ పెన్ పవర్:ఇంటర్నెట్, సోషల్ మీడియా కారణంగా చాలా మంది పొద్దస్తమానం స్మార్ట్ ఫోన్లతోనే గడిపేస్తున్నారు. రాత్రి చాలా సేపు దానితోనే గడుపుతూ ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయమే ఆలస్యంగా మేల్కొనడం, లేవగానే ఫోన్ పట్టుకుని కూర్చోవడం వంటివి సాధారణమైపోయాయి. దీని కారణంగా మన మెదడు మొద్దుబారిపోతోందని... ఆలోచనా శక్తి, ఏకాగ్రత తగ్గిపోతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే రోజూ పొద్దునే కొన్ని రకాల అలవాట్లను చేసుకుంటే... మెదడు చురుకుగా మారుతుందని వివరిస్తున్నారు.

**రోజూ దాదాపు ఒకే సమయంలో నిద్రలేవడం**

ఎవరైనా సరే రోజూ దాదాపు ఒకే సమయంలో నిద్ర లేవడం వల్ల మన శరీరంలోని జీవగడియారం (సర్కాడియం రిథమ్) సరిగా సెట్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుందని వివరిస్తున్నారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని స్పష్టం చేస్తున్నారు.

**యోగా లేదా స్ట్రెచింగ్ వ్యాయామాలు, మెడిటేషన్ చేయండి**

ఉదయమే కాసేపు యోగా లేదా కండరాలను సాగదీసే స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు విడుదల అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ధ్యానం (మెడిటేషన్) చేయడం వల్ల కూడా ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు. వీటితో శరీరంలో ఒత్తిడి తగ్గి, అప్రమత్తత పెరుగుతుందని వివరిస్తున్నారు. దీనితో రోజంతా మెదడు, శరీరం చురుకుగా ఉంటాయని స్పష్టం చేస్తున్నారు.

**మీ ఆలోచనలు, లక్ష్యాలను రాసుకోవడం...**

రోజూ ఉదయం నిద్రలేచిన కొంతసేపటి తర్వాత ఆ రోజుకు సంబంధించి మీరు చేయాల్సిన పనులు, ఆలోచనలు, లక్ష్యాలను రాసిపెట్టుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీలో ఒత్తిడిని తగ్గించి, సమస్యలను పరిష్కరించుకోగల శక్తిని పెంచుతుందని... కొత్త ఆలోచనలను కలిగిస్తుందని వివరిస్తున్నారు. ఉదయమే ఫ్రెష్ గా తగిన నిర్ణయాలు తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

**ఏదైనా చదవడం... ప్రాక్టీస్ చేయడం...**

ఉదయమే ఏదైనా చదవడం, నేర్చుకోవడం, పజిల్స్ సాల్వ్ చేయడం వంటివి మెదడు షార్ప్ అవడానికి తోడ్పడతాయని నిపుణులు తేల్చి చెబుతున్నారు. మెదడులో కొత్త సమాచారం స్టోర్ అవడం, సృజనాత్మకంగా ఆలోచించడం ద్వారా ఉత్సాహంగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

**సరైన పోషకాహారం తీసుకోవడం...**

ఉదయమే శరీరానికి, మెదడుకు తగిన శక్తిని అందించగల సరైన పోషకాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్లు తగిన మోతాదులో ఉండేలా చూసుకుంటే... రోజంతా ఉత్సాహంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

**ఉదయమే కాసేపు ఎండలో గడపండి**

రోజూ ఉదయమే కాసేపు ఎండలో గడిపితే.. శరీరంలో సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి రోజంతా ఉత్సాహంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఉదయపు ఎండలో యోగా, వ్యాయామం, ధ్యానం వంటి చేయవచ్చని... దీనివల్ల రెండు రకాలుగానూ లాభం ఉంటుందని వివరిస్తున్నారు.

**పరగడుపునే కనీసం ఒక గ్లాసు నీళ్లు తాగండి**

రాత్రంతా చెమట, శ్వాస ద్వారా నీరు వెళ్లిపోయి... ఉదయమే శరీరంలో కాస్త డీహైడ్రేషన్ పరిస్థితి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల ఉదయమే కాలకృత్యాలు తీర్చుకున్నాక పరగడుపునే కనీసం ఒక గ్లాసు నీళ్లు తాగాలని సూచిస్తున్నారు. దీనితో శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు బయటికిపోయి శుభ్రం అవుతుందని.. మెదడుకు చురుకుదనాన్ని ఇస్తుందని చెబుతున్నారు. గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలుపుకొని తాగడం వల్ల మరింత ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు.

**వ్యాయామం తప్పనిసరిగా చేయండి**

రోజూ ఉదయమే తప్పనిసరిగా కొంతసేపు వ్యాయామం చేయండి. వేగంగా నడవడం (బ్రిస్క్ వాక్), లేదా చిన్నపాటి వ్యాయామాలు చేసినా... శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. మెదడుకు ఆక్సిజన్ తగిన స్థాయిలో అందుతుంది. అంతేగాకుండా వ్యాయామం వల్ల శరీరంలో బ్రెయిన్ డిరైవ్డ్ న్యూరోట్రాపిక్ ఫ్యాక్టర్ విడుదల అవుతుంది. ఇది జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను, నేర్చుకునే శక్తిని మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు.